మాట్లాడుతున్న విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ వేణు గోపాలాచారి

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

జఫర్‌గడ్, జనవరి 17 : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కన్జూమర్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ ఫోరం(సీజీఆర్ఎఫ్) కృషి చేస్తున్నదని ఫోరం చైర్మన్ ఎన్‌వీ వేణు గోపాలాచారి అన్నారు. జఫర్‌గడ్‌లోని సబ్‌స్టేషన్ ఆవరణలో టీజీఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టును శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వేణు గోపాలాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకల్ కోర్టులో మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు, విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలపై రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. తిమ్మంపేట శివారులో అదాని గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యుత్ సంస్థ 765 కేవీ లైన్‌తో అనేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఫిర్యాదు చేశారు. విద్యుత్ లైన్ తమ బావుల వద్ద గల సుమారు 100 ట్రాన్స్‌ఫార్మర్లపై నుంచి వెళ్తుండడంతో అవి కాలిపోయి, బోరు మోటర్లు కూడా మరమ్మతుకు వస్తున్నాయని ఫోరం దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన వేణుగోపాలాచారి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఫోరం దృష్టికి తగిన ఆధారాలతో తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఫోరం సభ్యులు కే రమేశ్, ఆర్ చరణ్‌దాస్, ఎం రామారావు, స్టేషన్ ఘన్‌పూర్ డీఈఈ రాంబాబు, జనగామ టెక్నికల్ డీఈ గణేశ్, జయరాజ్, రమేశ్, ఏడీఈ రణధీర్‌రెడ్డి, ఏఈ లక్ష్మీనారాయణ, ఏఏఈ శివ కుమార్, జఫర్‌గడ్ ఏఈ విశ్వసాహితి, శంకర్, విద్యుత్ లైన్‌మెన్లు, అసిస్టెంట్ లైన్‌మెన్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

వైద్యులు అందుబాటులో ఉండాలి : కలెక్టర్

రోగితో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 17: వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆర్డీవో డీఎస్ వెంకన్నతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, నర్సులకు సంబంధించిన అటెండెన్స్ రిజిస్టర్లు, ఓపీ, ఐపీ రిజిస్టర్లను పరిశీలించారు. ఓపీ వార్డు, ఐపీ వార్డులను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. దవాఖాన పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోజూ ఫాగింగ్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, మండుల నిల్వల రిజిస్టర్లను పరిశీలించి, రక్త నమూనాలను అధిక సంఖ్యలో సేకరించి, వాటి రిపోర్ట్ లను సకాలంలో అందించాలన్నారు. ఓపీ సేవలను మరింతగా పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీపీవో స్వరూపారాణి, ఎంపీడీవో విజయశ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, దవాఖాన సూపరిండెంట్ డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ జనార్దన్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ ప్రదీప్ కుమార్, డాక్టర్ మౌనిక పాల్గొన్నారు.

అంగన్‌వాడీలతో పిల్లల సంక్షేమానికి కృషి

అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీస్తున్న అదనపు కలెక్టర్

బచ్చన్నపేట, జనవరి 17 : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, బాలింతలు, కిశోర బాలికల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు గుర్తించి, పోషకాహారం అందించాలన్నారు. చిన్నారులకు సైతం మరుగుదొడ్ల సౌకర్యం ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో ఫ్లోరెన్సి, సీడీపీవో రమాదేవి, సూపర్‌వైజర్ మనోహర, కవిత, ఎంపీడీవో మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, బాలమణి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను
★ వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ లో పనిచేయుటకు కంప్యూటర్ MS OFFICE, WORD, EXCEL ఆపరేటింగ్ లో డిగ్రీ అర్హతతో తెలుగు & ఇంగ్లీష్ TYPE Writing లో అనుభవం కలిగిన మహిళలు/ పురుష అభ్యర్థులు మరియు ఆఫీసులో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. సంప్ర :9866160555
NTW-000

PLOTS FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

CHANGE OF NAME
★I, BOINAPALLY DEVENDAR RAO, S/o. Boinapally Linga Rao, Resident of H.No. 1-23, Gopalpur (V), Yelkathurthy (M), Hanumakonda Dist.-505 476. Change My Name BOINAPELLY DEVENDER RAO to BOINAPALLY DEVENDAR RAO for all purposes.
NT-337378

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- పలు గ్రామాల్లో సర్వే పరిశీలన

జనగామ చౌరస్తా : పట్టణంలో మహిళతో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

పాలకుర్తి : సర్వేను పరిశీలిస్తున్న జిల్లా ప్రత్యేకాధికారి టీ వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

జనగామ చౌరస్తా/స్టేషన్‌ఘన్‌పూర్/చిల్పూరు, జనవరి 17 : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం జనగామ పట్టణంలోని కుర్మవాడ, బాలాజీ నగర్‌లో జరుగుతున్న ప్రభుత్వ పథకాల సర్వే తీరును కలెక్టర్ పర్యవేక్షించారు. పలు ఇళ్లలోకి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులకు లబ్ధి చేకూర్చడానికి వీలుగా నిర్వహిస్తున్న సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అధికారులు వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, బొట్ల రవి పాల్గొన్నారు. అలాగే, స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరుగుతున్న రైతు భరోసా సర్వేను కలెక్టర్ పరిశీలించారు. రైతు భూములను పరిశీలించి, అందులో పంటలు పండిస్తున్నారా? లేదా? పరిశీలించాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సర్వేయర్ రాణాప్రతాప్, ఆర్ఐలు శ్రీకాంత్, సతీశ్, ఏఈవో నర్సింగరావు, జూనియర్ అసిస్టెంట్ అభి, వరుణ్ ఉన్నారు. చిల్పూరు మండలం చిన్నపెండ్యాలలో సర్వేను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీవో మధుసూదనాచారి, మండల స్పెషల్ ఆఫీసర్ మాధవీలత, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎంఆర్ఐ వినీత్, చిల్పూరు ఎస్సై నవీన్ కుమార్, ఏఈవో వినయ్‌కుమార్, సర్వేయర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శేషుకుమార్ ఉన్నారు.

పారదర్శకంగా నిర్వహించాలి

పాలకుర్తి/కొడకండ్ల: ప్రభుత్వ పథకాల సర్వేలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని ఆర్ఎన్ఆర్ కమిషనర్, జిల్లా ప్రత్యేకాధికారి టీ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో పథకాల అమలుపై అదనపు కలెక్టర్(రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారులతో వినయ్ కృష్ణారెడ్డి స్వయంగా మాట్లాడారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో ఎన్ వసంత, డీఎస్‌వో సరస్వతి, హౌసింగ్ డీఈ సాయిరాం రెడ్డి, తహసీల్దార్ పీ శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు, ఎంపీవో రవీందర్, నాయబ్ తహసీల్దార్ వేణు, ఆర్ఐ రాకేశ్, ఏపీవో అంబాల మంజుల, పంచాయతీ కార్యదర్శి కపిలవాయి వెంకటాచారి ఉన్నారు. అలాగే, కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణ రెడ్డి, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పరిశీలించారు. తహసీల్దార్ చంద్రమోహన్, అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కొనసాగిన సర్వే

జఫర్‌గడ్/తరిగొప్పుల : ప్రభుత్వ పథకాల అమలు కోసం చేపట్టిన సర్వే జఫర్‌గడ్ మండలంలోని గ్రామాల్లో రెండో రోజు కొనసాగింది. కోనాయిచలం, తీగారం, ముగ్ధంతండా, రేగడితండా గ్రామాల్లో జరిగిన సర్వేలో ఎంపీడీవో సుమన్, తహసీల్దార్ శంకరయ్య, ఏవో కర్ణాకర్ రెడ్డి, ఆర్ఐ అనిల్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అలాగే, తరిగొప్పుల మండలంలోని మార్యాపురంలో జరిగిన సర్వేను మండల ప్రత్యేక అధికారి రాణాప్రతాప్ పరిశీలించారు. మండల పంచాయతీ అధికారి మాలతి, పంచాయతీ కార్యదర్శి ఆమనగంటి మహేందర్, ఏఈవో స్వాతి, తిరుమల్‌రెడ్డి, మంజుల, కారోబార్ నవీన్ పాల్గొన్నారు.

అత్తారింటికి వచ్చిన అల్లుడు అదృశ్యం

రవికుమార్

పాలకుర్తి, జనవరి 17 : అత్తారింటికి వచ్చిన అల్లుడు అదృశ్యమైన ఘటన మండలంలోని బమ్మెరలో వెలుగు చూసింది. ఎస్సై దూలం పవన్‌కుమార్ కథనం ప్రకారం.. హైదరాబాద్ కొత్తపేట ప్రాంతానికి చెందిన నాలుకల రవికుమార్‌కు బమ్మెర గ్రామానికి చెందిన జయంతితో గత నెల 26న వివాహమైంది. ఈ క్రమంలో రవి కుమార్ సంక్రాంతి పండుగకు అత్తాగారింటికి వచ్చాడు. ఈ 14న రాత్రి రవికుమార్ తన స్నేహితులు ఫోన్ చేస్తున్నారని, మళ్లీ వస్తానని చెప్పి బయటికి వెళ్లాడు. రాత్రి దాటినా రాకపోవడంతో స్నేహితులు, బంధువులకు ఫోన్ చేశారు. అయినా అతడి ఆచూకీ తెలియలేదు. దీంతో భార్య జయంతి గురువారం మధ్నాహ్నం పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. రవికుమార్ కాల్ లిస్ట్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సై దూలం పవన్‌కుమార్ తెలిపారు.

విద్యుదాఘాతంలో ఎద్దు మృతి

తరిగొప్పుల, జనవరి 17 : విద్యుదాఘాతంలో ఎద్దు మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. రైతు పోచమ్మల బుచ్చయ్య వరి నాటు వేస్తుండగా గొర్రు కొడుతున్న సయయంలో వరం గట్టు పైన ఉన్న విద్యుత్ తీగలను గమనించక పోవడంతో ప్రమాదవశాత్తు ఎద్దు తాకి కరెంటు షాక్‌తో మృతి చెందినట్లు తెలిపారు. ఎద్దు విలువ రూ.లక్ష వరకు ఉంటుందని బాధితులు తెలిపారు.

23న ధర్నాను జయప్రదం చేయాలి

చిల్పూరు, జనవరి 17 : మండలంలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు పార్టీ మండల కార్యదర్శి సాదం రమేశ్ తెలిపారు. ఈ మేరకు రాజవరం గ్రామంలో శుక్రవారం కరపత్రలను ఆవిష్కరించారు. అనంతరం రమేశ్ మాట్లాడుతూ చిల్పూర్ మండలంలో రైతులకు సాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులకు పింఛన్లు అందించాలని డిమాండ్ చేశారు. మండల అభివృద్ధిపై పాలకులు శ్రద్ధపెట్టడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో కన్నెబోయిన రవి, తీగల రమేశ్, కే యాదగిరి, కే రాజు, కె అజీమ్, కే కొమురయ్య, కాల్వ సంపత్ పాల్గొన్నారు.

21 నుంచి గ్రామ సభలు

జఫర్‌గడ్, జనవరి 17 : మండలంలోని గ్రామాల్లో ఈ నెల 21 నుంచి 23 వరకు గ్రామ సభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాల సర్వే అనంతరం ఈ గ్రామ సభలు నిర్వహించి, లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. 21న కూనూరు, అలియాబాద్, ఒబులాపూర్, ముగ్ధంతండా, తీగారం, తమ్మడపల్లి(ఐ), జపర్‌గడ్ గ్రామాల్లో, 22న రఘునాథపల్లి, తమ్మడపల్లి(జి), సూరారం, తిమ్మంపేట, లోక్యానాయక్‌తండా, తిమ్మాపూర్, హిమ్మత్‌నగర్ గ్రామాల్లో, 23న కోనాయిచలం, దుర్గానాయక్ తండా, తిడుగు, శాపల్లి, ఉప్పుగల్లు, సాగరం, ఏబీ తండా, రేగడబితండా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు సుమన్ వివరించారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ప్రసాద్

పాలకుర్తి, జనవరి 17 : ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన చారగొండ్ల ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. త్వరలోనే అన్ని గ్రామ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, సేవాదళ్ మండల అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన నాగమల్ల సోమన్నను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ



దేవరుప్పుల : పెద్దమడూరులో మమత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల/కొడకండ్ల, జనవరి 17 : పలు గ్రామాల్లో శుక్రవారం పర్యటించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బాధిత కుటుంబాలకు పరామర్శించారు. దేవరుప్పుల మండలం పెదమడూరుకు చెందిన కేమిడి మమత ఇటీవల తేనెటీగల దాడిలో గాయపడి మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ఎర్రబెల్లి పరామర్శించారు. మమత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె భర్త కేమిడి సాగర్, ఇద్దరు కూతుళ్లు, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే, అదే గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు గొడిశాల నర్సయ్య తండ్రి అబ్బయ్య అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ధర్మాపురానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బింత రాజు ఇంట్లో ఓ వేడుక జరగగా మాజీ మంత్రి హాజరయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేష్, ఏల సుందర్, ధరావత్ రాంసింగ్, చింత రవి, జోగు సోమనర్సయ్య, అనంతోజు కృష్ణమూర్తి, నల్ల ఉమేశ్, పానుగంటి గిరి, కృష్ణ, బండ రాములు, సంజీవరెడ్డి, వ్యామల సుధాకర్‌రెడ్డి, పోచంపల్లి కొండయ్య, చంద్రగిరి కొంరయ్య, సంపత్, గొడిశాల శివ పాల్గొన్నారు. అలాగే, కొడకండ్ల మండలంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన దండెంపల్లి స్వరూప అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన దండెంపల్లి అంజయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందే రామోజీ, చెంచు రాజిరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ దేశగాని సతీశ్, బీఆర్ఎస్ నాయకులు కప్పల శ్రీనివాస్, కుంచం హరీశ్, పనస రాజు, తాళ్ల శోభన్ ఉన్నారు.

వాలీబాల్ క్రీడాకారుడికి సన్మానం

దేవరుప్పుల : సీఎం కప్ వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుడు బబ్బూరి మహేశ్‌ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఘనంగా సన్మానించారు. పెదమడూరుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బబ్బూరి రవి కుమారుడైన మహేశ్ పదో తరగతి చదువుతున్నాడు. ఇటీవల రాష్ట్ర స్థాయి ఫైనల్‌లో ప్రతిభ కనబరిచి జట్టు గెలుపునకు దోహదపడ్డాడు. ఈ మేరకు మండలకేంద్రంలో మహేశ్‌ను ఎర్రబెల్లి శాలువతో సత్కరించి, అభినందించారు.

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

జనగామ చౌరస్తా : అంబేద్కర్ విగ్రహం వద్ద కవులు, కళాకారులతో దరువు అంజన్న, మోహన్ బైరాగి

జనగామ చౌరస్తా, జనవరి 17 : ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమ కవి, గాయకుడు దరువు అంజన్నతోపాటు ప్రముఖ రచయిత మోహన్ బైరాగి డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించే 'వేల గొంతులు-లక్ష డప్పులు' మహా కళా ప్రదర్శన విజయవంతం కోసం శుక్రవారం నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో వీరు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లాలోని బీసీ కవులు, కళాకారులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లాలోని బీసీ కవులు, కళాకారులు ఎస్సీ వర్గీకరణకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు స్వచ్ఛందంగా వెల్లడించారు. అనంతరం దరువు అంజన్న, మోహన్ బైరాగి మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. 'వేల గొంతులు-లక్ష డప్పులు' మహా కళా ప్రదర్శనకు జిల్లా నలుమూలల నుంచి కవులు, కళాకారులు, దండోరా డప్పులతో ఉద్యమ నిప్పు కణికల్లా తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ కవులు, రచయితలు కన్న పరశురాములు, జీవై కృష్ణ, వెంకటాచారి, ఐలా సోమనర్సింహాచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, రెడ్డి రత్నాకర్‌రెడ్డి, చిలుమోజు సాయి కిరణ్, రవి గౌడ్, గట్టగల్ల సంజీవ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్, రాజశేఖర్, రాజు, రవిందర్, సుధాకర్, రవి, మహేశ్, ఉదయ్, కవిత, మౌనిక, నగేశ్ పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

బచ్చన్నపేట/దేవరుప్పుల : లక్ష డప్పులు, వేల గొంతుల మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పాకాల కుమారస్వామి కోరారు. బచ్చన్నపేట బస్టాండ్ ఆవరణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బొడ్డు నవీన్, అల్వాల రాజు, అల్వాల అజయ్, బొడ్డు వెంకటేశ్ పాల్గొన్నారు. అలాగే, దేవరుప్పులలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. దండోరా పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడ సుధాకర్, జోగు సుదర్శన్, విజయ్ మాదిగ, జోగు కిరణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు భిక్షపతి, కొంగరి రాములు, కళాకారులు చింత పరుశరాములు, జోగు కొమురయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో మల్లికార్జున్

వైద్యసిబ్బంది టార్గెట్లను పూర్తి చేయాలి

లింగాలఘనపురం, జనవరి 17 : వైద్య సిబ్బంది తమ టార్గెట్లను పూర్తి చేయాలని డీఎంహెచ్‌వో మల్లికార్జున్, పీవో రవీందర్ సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని శుక్రవారం ఉదయం డీఎంహెచ్‌వో మల్లికార్జున్, సాయంత్రం పీవో రవీందర్ వేర్వేరుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు ప్రయత్నించాలన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలన్నారు. టీకాలను నిర్ణీత సమయంలో వేయాలన్నారు. వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సిబ్బంది నిర్లక్ష్య వైఖరిని వీడాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి రవితేజ, స్వర్ణలత పాల్గొన్నారు.

'మతోన్మాదాన్ని తిప్పికొట్టాలి'

పాలకుర్తి/రఘునాథపల్లి, జనవరి 17: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దు చేసి, మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తోందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎండీ అబ్బాస్ మండిపడ్డారు. సంగారెడ్డిలో ఈ నెల 25 నుంచి 28 వరకు నిర్వహించే సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ స్మారక భవన్‌లో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు ఇర్రి అహల్య, సింగారపు రమేశ్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, బొట్ల శేఖర్, బూడిద గోపీ, జోగు ప్రకాశ్, మునిగాల రమేశ్, చిట్యాల సోమన్న, ఈదునూరి మదార్, మాచర్ల సారయ్య, సోమ సత్యం, మాసంపల్లి నాగయ్య పాల్గొన్నారు. అలాగే, రఘునాథపల్లి మండలంలోని నిడిగొండలో సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. నాయకులు నామాల యాదగిరి, తూడి ఐలయ్య, బండారి యాదగిరి, ఉరడి రాజేందర్, గోపగోని వెంకటేశ్వర్లు, జ్యోతి చంద్రయ్య, కాసర్ల లింగయ్య పాల్గొన్నారు.

నేడు బచ్చన్నపేటకు ఎమ్మెల్యే పల్లా

బచ్చన్నపేట, జనవరి 17: మండల కేంద్రంలో అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి శనివారం వస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు బచ్చన్నపేటలోని మోడల్ హౌస్ నిర్మాణ పనులను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమనికి మండల ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, పీఏసీఎస్ డైరెక్టర్లు, బీఆర్ఎస్ కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు జనగామలో జాబ్ మేళా

జనగామ చౌరస్తా, జనవరి 17 : నిరుద్యోగ యువతకు ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగాలు కల్పించడానికి కలెక్టరేట్‌లో శనివారం ఉదయం 10.30 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఎం మల్లయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామ్ చిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జనగామ బ్రాంచ్‌లో ప్లేస్‌మెంట్స్ కోసం ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన ఫ్రెషర్స్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ కాపీలతో సకాలంలో హాజరుకావాలని సూచించారు. అభ్యర్థులు 18 నుంచి 35 ఏళ్లలోపు ఉండాలని తెలిపారు. నెలకు రూ.15 వేల వేతనంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ ఇతర ఇన్సెంటివ్స్ ఇవ్వనున్నట్లు వివరించారు. వివరాలకు 7995430401 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

శిబిరాన్ని ప్రారంభిస్తున్న శివరాజ్ యాదవ